చేరికలపై అధికార పార్టీ నేతల దృష్టి

- జిల్లాలో ప్రతిపక్ష పార్టీల్లో బలమైన నేతలను గుర్తించి మంతనాలు
- పార్టీలో చేరితే తగిన అవకాశాలు ఇస్తామని అధికార పార్టీ నేతల హామీలు
- తమ పార్టీల నుంచి నేతలు వెళ్లకుండా ప్రయత్నాలు చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ నేతలు



నిజామాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో చేరికలపై అధికార పార్టీ నేతలు దృష్టి పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో బలమైన నేతలను గుర్తిస్తున్నారు. వారిని ఎన్నికలలోపు చేర్చుకునేందుకు మంతనాలు జరుపుతున్నారు. పార్టీలోకి వస్తే అవకాశాలను కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. రిజర్వేషన్లకు అనుగుణంగా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. గ్రామ, మండల స్థాయిలో బలమైన నేతలను గుర్తించి పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. వీరితో పాటు ఇతర సీనియర్ నేతలతో కూడా మంతనాలు జరుపుతున్నారు. బీఆర్ఎస్, బీజేపీతో పాటు ఇతర పార్టీల నేతలను తమ పార్టీలో చేర్చుకొని స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లను సాధించే విధంగా ప్రయత్నాలను చేస్తున్నారు. వలసలపై అధికార పార్టీ నేతలు దృష్టి పెట్టడంతో బీఆర్ఎస్, బీజేపీ నేతలు కూడా అప్రమత్తం అయ్యారు. పార్టీలో ఉంటేనే తగిన అవకాశాలు వస్తాయని వారికి హామీలను ఇస్తున్నారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఇప్పటి నుంచే క్యాడర్‌ను సన్నద్ధం చేస్తున్నారు. మొత్తంగా సీనియర్ నేతలు వలసలు వెళ్లకుండా ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.

కులగణన పూర్తి కాగానే స్థానిక ఎన్నికలు

రాష్ట్రంలో బీసీ కులగణన పూర్తి కాగానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజాపరిషత్‌కు ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించిన తర్వాత మున్సిపాలిటీ ఎన్నికలపైన దృష్టి పెట్టనున్నారు. ఇప్పటికే సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయి పదినెలలు గడిచిపోయింది. ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీకాలం పూర్తయి ఐదు నెలలు గడిచిపోయింది. గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలనను కొనసాగిస్తున్నారు. జనవరి లేదా ఫిబ్రవరి నెలలో ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించనుండటంతో అధికార పార్టీ నేతలు వలసలపై దృష్టి పెట్టారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. పంచాయతీల నుంచి మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్‌లో నామమాత్రం ప్రాతినిధ్యం కొనసాగింది. ఈ దఫా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం మరో నాలుగేళ్ల పాటు సమయం ఉండటం వల్ల స్థానిక సంస్థలన్నింటిలో మెజార్టీ సీట్లను కైవసం చేసుకునేందుకు నేతలు ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్నారు.

సీనియర్ నేతలను బరిలో దించేందుకు ప్రయత్నాలు

జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలో ఈ దఫా రిజర్వేషన్లకు అనుగుణంగా సీనియర్ నేతలను బరిలోకి దించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీలో దీర్ఘకాలికంగా ఉన్న వారితో పాటు ఎన్నికల సమయంలో చేరిన వారి ద్వారా పోటీలో ఉంచేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. వీరే కాకుండా బీఆర్ఎస్, బీజేపీతో పాటు ఇతర పార్టీలో ఉన్న అన్ని వర్గాలకు చెందిన సీనియర్ నేతలను గుర్తిస్తూ పార్టీలో చేరాలని కోరుతున్నారు. మాజీలతో పాటు బలమైన నేతలను గ్రామ, మండల స్థాయిలో ఉన్న వారితో చర్చలు జరుపుతున్నారు. ఆయా వర్గాలకు అనుగుణంగా వారితో చర్చించి కాంగ్రెస్‌లో చేరాలని కోరుతున్నారు. ప్రభుత్వం నాలుగేళ్లపాటు ఉండటం, పార్టీలోకి వస్తే రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీ చేసే అవకాశం ఉంటుందని వారికి వివరిస్తున్నారు.

జిల్లాలో 545 గ్రామ పంచాయతీలు

జిల్లాలో 545 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన మండలాలు కలుపుకొని మొత్తం 33 ఉన్నాయి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ గ్రామ పంచాయతీలతో పాటు మండలాలకు ఎన్నికలను నిర్వహిస్తారు. వీటిలో మెజార్టీ ఎంపిటిసిలు, జెడ్పిటిసిలను కైవసం చేసుకుంటే మండల అధ్యక్షులతో పాటు జెడ్పి కూడా తమ పార్టీ చేతుల్లోకి వస్తుందని భావిస్తున్నారు. అన్ని పంచాయతీలు, మండలాల్లో బలమైన నేతలను ఈ దఫా పోటీలో దింపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీలో చేరే వారికి ఒకవేళ రిజర్వేషన్లకు అనుగుణంగా అవకాశాలు రాకుంటే నామినేటెడ్ పదవులతో పాటు పార్టీలో తగిన అవకాశాలు కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. ఇతర పార్టీల నుంచి నేతలు చేరే విధంగా ప్రయత్నాలను చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఇతర జిల్లాల్లో ఎక్కువ సీట్లు వచ్చిన జిల్లాలో రెండే సీట్లను గెలుచుకున్నారు. పార్లమెంట్‌లో కూడా అవకాశం రాలేదు. స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లను పొందితే వచ్చే ఎన్నికల నాటికి బలంగా ఉంటుందని భావించి ప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్ఎస్‌లోని కీలక నేతలను పార్టీలో చేర్చుకునే విధంగా ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. నాలుగేళ్ల పాటు ప్రభుత్వం ఉంటుందని పార్టీలో చేరితే పనులు చేసుకునే అవకాశం ఉంటుందని వారికి నచ్చచెబుతూ వలసలను ప్రోత్సహిస్తున్నారు. మరో రెండున్నర నెలల్లో మున్సిపాలిటీల కౌన్సిలర్లు, కార్పొరేటర్ల పదవీకాలం పూర్తవుతుండటంతో వారిని కూడా పార్టీలో చేర్చుకునేందుకు నేతలు ఈ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలను చేస్తుండటంతో బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ నేతలు క్యాడర్‌తో

మిగతా 8వ పేజీలో...



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపట్టాలి

- వాస్తవ పరిస్థితులను యాప్‌లో అప్‌లోడ్ చేయాలి
- ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రక్రియ చేపట్టాలి
- అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు తప్పవు
- మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపట్టాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్‌లు, వార్డులల్లో క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను చేపట్టాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్‌లు, ఆయా మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లకు కలెక్టరేట్‌లో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్‌ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారిగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లకు వెళ్లి ఏఏ అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్‌లో వివరాలను ఏ విధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీపీటీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై శనివారం అన్ని

మిగతా 8వ పేజీలో...



సమీక్ష సమావేశానికి హాజరైన అధికారులు



కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ అర్వింద్

- జక్రాన్‌పల్లి విమానాశ్రయంపై చర్చ

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును ఎంపీ ధర్మపురి అర్వింద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో కలిసి జక్రాన్‌పల్లి విమానాశ్రయ జాప్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు జక్రాన్‌పల్లి విమానాశ్రయ నిర్మాణం అందుకు స్థల అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రతిపా దనలు పంపలేదని సంవత్సరాలుగా ఓఎల్ఎస్ సర్వే పెండింగ్‌లో ఉందని తెలిపారు. అనంతరం ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ ఓఎల్ఎస్ సర్వే చేస్తే ఎయిర్ పోర్ట్ పనులు ప్రారంభ మవుతాయని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు పంపిన తర్వాతే జక్రాన్‌పల్లిలో విమానాలు దిగే ఆస్కారం ఉందన్నారు. ఏళ్లుగా సర్వే పెండింగ్‌లో ఉంటే గత ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. విమానాశ్రయ ఏర్పాటు అంశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి చొరవ తీసుకొని కేంద్రానికి త్వరగా ప్రతిపాదనలు పంపాలన్నారు. అంతకుముందు లోక్‌సభలో జక్రాన్‌పల్లి విమానాశ్రయంపై ప్రశ్నించారు. అందుకు సమాధానంగా సహాయమంత్రి మురళీధర్ మాహోల్ బదులు ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎయిర్‌పోర్టు అథారిటీ విమానాశ్రయాల నిర్మాణానికి 6 చోట్ల ప్రీ ఎలిజిబిలిటి అధ్యయనం నిర్వహించిందని అందులో భాగంగా వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో బ్రౌన్ ఫీల్డ్, నిజామాబాద్ జిల్లాలో జక్రాన్‌పల్లి వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి సాంకేతికంగా వీలున్నట్లు గుర్తించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని మాహోల్ తెలిపారు.

ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో జిల్లా పనితీరు భేష్

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి కితాబు
- ఈఆర్‌వో, ఈవీఎం గోదాంల సందర్శన
- ఈఆర్‌వోలు, సహాయ ఈఆర్‌వోలతో సమీక్ష

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం పనితీరు బేషుగ్గా ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి ప్రశంసించారు. ఇతర అన్ని జిల్లాలతో పోలిస్తే ముసాయిదా ఓటరు జాబితా రూపకల్పన, మార్పులు చేర్పులకు సంబంధించి దాఖలైన దరఖాస్తుల పరిష్కారం, రికార్డుల నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నారని సంతృప్తి వెలిబుచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుతో కలిసి నగరంలోని ఆర్‌డివో కార్యాలయం, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఈఆర్‌వో ఆఫీస్‌ను ఆయన పరిశీలించారు. నోటీసు బోర్డులపై అతికించిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, చిరునామాల మార్పు, పేర్ల తొలగించి తదితర వాటికి సంబంధించిన దరఖాస్తుల పరిష్కారంలో మార్గదర్శకాలు పాటించారా లేరా అని రికార్డులను పరిశీలించి నిర్ధారణ చేసుకున్నారు. ఉపాధ్యాయ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఈఆర్‌వోలకు కీలక సూచనలు చేశారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో కొనసాగుతున్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల నుంచి వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. బోధనేతర విధుల్లో కొనసాగే వారి పేర్లు ఎమ్మెల్సీ ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటరు జాబితాలో ఉండకుండా జాగ్రత్తగా చూడాలన్నారు. ఓటరు జాబితా నుంచి మృతి చెందిన వారి పేర్లు తొలగించే సందర్భంలో మరణ ధ్రువీకరణ పత్రం జత చేయాలన్నారు. జిల్లాకు ఆనుకొని మహారాష్ట్ర సరి హద్దు ప్రాంతం ఉన్నందున పొరుగు రాష్ట్రాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నవారు స్థానికంగా కూడా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. అనంతరం వినా యక్‌నగర్‌లోని ఈవీఎం గోదాంను సందర్శించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బీయూలు, సీయూలు, వీవీప్యాట్‌లు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.



ఓటరు ముసాయిదా జాబితాను పరిశీలిస్తున్న సుదర్శన్‌రెడ్డి



ఈవీఎం గోదాంను పరిశీలిస్తూ..

ఈఆర్‌వోలతో సమీక్ష

నిజామాబాద్ అర్బన్, రూరల్, ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, సహాయ ఈఆర్‌వోలతో రాష్ట్ర ఎన్నికల అధికారి కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఎస్ఎస్ఆర్ ప్రక్రియలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల గురించి కలెక్టర్ ఆయనకు వివరించారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాలు సజావుగా జరుగుతున్నాయని ఇకముందు కూడా ఇదే తరహా శ్రద్ధ చూపాలని సీఈవో తెలిపారు. ఒక కుటుంబానికి చెందిన వారంతా ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా చిరునామాలో తప్పులు, మార్పులు ఉంటే సరిచేయాలని ఓటరు జాబితాలో ఫొటో స్పష్టంగా ఉండాలని అన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, కిరణ్మయి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్‌డీవోలు పాల్గొన్నారు.

ఈనెల 9 వరకు పేర్ల నమోదుకు అవకాశం

నిజామాబాద్, ఆదిలాబాద్, మేదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు చెందిన అర్హత కలిగిన ఓటర్లు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం ఈనెల 9 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. ఆన్‌లైన్‌లో లేదా ఏఈఆర్‌వో కార్యాలయాల్లో నేరుగా కూడా ఓటర్లు దరఖాస్తులు సమర్పించవచ్చని గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

అట్టహాసంగా జిల్లాస్థాయి ఇన్‌స్పైర్
- హాజరైన అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలు
- 126 ఎగ్జిబిట్ల ప్రదర్శన
- ఆలోచింపజేసేలా విద్యార్థుల ప్రదర్శనలు
7



కోనోకార్పస్ వద్దు.. ఆక్సిజన్ మొక్కలే ముద్దు!
- ఆర్మూర్, పెర్కిట్ రహదారి గుండా కోనోకార్పస్ మొక్కలు
- ఆ మొక్కలతో నష్టాలే తప్ప లాభాలు లేవంటున్న శాస్త్రవేత్తలు
- తొలగించి ఆక్సిజన్ మొక్కలు నాటాలంటున్న స్థానిక ప్రజలు
7

ఆ ఏడు గ్రామాల ప్రజలకు అందని ఆర్టీసీ సేవలు
- రోడ్లు బాగుపడినా గ్రామాలకు బస్సులను నడపని అధికారులు
- విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
7



ఓటరు రికార్డుల నిర్వహణలో నిబంధనలు పాటించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

బోధన్‌రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బీఎల్‌వోలు ఓటరు రికార్డుల నిర్వహణపై ప్రభుత్వ నియమ, నిబంధనలను కచ్చితంగా పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విఠల్‌ను ఓటరు జాబితా, ఓటరు నమోదు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్పులు దొర్లకుండా జాబితాను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాలు సజావుగా జరుగుతున్నాయని ఇకముందు కూడా ఇదే తరహా శ్రద్ధ చూపించాలన్నారు. ఎన్నికల నిర్వహణ సంఘంలో పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని శాసన సభ, పార్లమెంట్ సాధారణ ఎన్నికలు ముగిసినందున ప్రస్తుతం లభించిన వెసులుబాటును సద్వినియోగం చేసుకుంటూ ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, చిత్రంలో కలెక్టర్



విజయోత్సవాలతో ప్రజాధనం వృథా

ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

- కాంగ్రెస్ అంటే ఆపన్న హస్తం కాదు.. భస్మాసుర హస్తం
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు 60 మోసాలకు నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో ఆర్ఆర్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలు గోసపడి మార్పు కోసం కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను నమ్మి అధికారం కట్టబెడితే.. ఏడాది పాలన పూర్తవుతున్నా అమలు చేసిన పాపాన పోలేదన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి నియంతలా వ్యవహరించి దశాబ్ది ఉత్సవాలు జరిపితే ప్రజలు తగిన బుద్ధి చెప్పి ఫామ్‌హౌజ్‌కు పరిమిత్తం చేశారని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏడాదికే విజయోత్సవాలు అని ప్రజాధనం వృథా చేయడం మొదలు పెట్టాడని అన్నారు. దశాబ్ది ఉత్సవాలకు సారును, కారును ఇంటికి పంపిన ప్రజలు ఈ ఉత్సవాలకు

మిగతా 8వ పేజీలో...

'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ దినేష్ సూచించారు. శుక్రవారం ఆలూర్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమ త్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆలూర్‌లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దోమలు వృద్ధి చెంద కుండా చర్యలు తీసుకోవాలని, దోమల వల్ల వచ్చే వ్యాధులు, దోమల నివార ణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సంతోష్, ఉదయ్, జమున, రాజగంగు, నాగలత, పద్మ, భూలక్ష్మీ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో శుక్రవారం ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చిత్రపటానికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయ కులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వినయ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో నెరవే రుస్తుందని అన్నారు. ఆలూర్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇట్టెం జీవన్, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్‌మున్న, అయ్యప్ప శీను, ఉదయ్, నవనీత్, ములకిడి శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ్ బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో 12 గంటల పుస్తక పఠనం

వేల్పూర్, డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం కుకునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా హెచ్ఎం హరిచరణ్ జ్యోతిప్రజ్వాలన చేసి 12 గంటల పుస్తక పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు పండితుడు పతాని గంగాధర్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రతీరోజు 18గంటలు పుస్తక పఠనం చేసేవాడు అనే వ్యాఖ్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని 12గంటల పుస్తక పఠన కార్యక్రమాన్ని 2012 నుంచి కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల చైర్మన్ దాసరి వనిత, మాజీసర్పంచ్ శ్రీరాం విజయ లింబాద్రి, మండల మాజీ వైస్ఎంపీపీ బోదేపల్లి సురేష్, రాజేశ్వర్, హెచ్ఎంలు రాజన్న, హరిప్రసాద్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

కోటగిరి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలం కొల్లూర్ గ్రామానికి చెందిన నిమ్మల పోశెట్టి అనే వ్యక్తికి జీవిత ఖైదు శిక్షను విధించినట్లు కోటగిరి ఎస్ఐ సందీప్ తెలిపారు. రెండేళ్ల క్రితం నిమ్మల పోశెట్టి తన భార్య అంజనిని గొడ్డలితో నరికి చంపినట్లు అతని కూతురు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు చార్జ్‌షీట్ వేసి కోర్టులో హాజరుపర్చారు. 5వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు మేజిస్ట్రేట్ రవికుమార్ నిందితుడు పోశెట్టికి జీవిత ఖైదు శిక్షను విధించడంతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో సంవత్సరం కఠిన కారాగార శిక్ష అనుభవించాలని తీర్పు వెల్లడించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆశా యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

కోటగిరి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా యూనియన్ కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా స్వప్న, ప్రధాన కార్యదర్శిగా రేష్మ, కోశాధికారిగా ఫర్జానా, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణి, కార్యవర్గ సభ్యులుగా పద్మ, సునీత, నాగమణి, మమత, అనిత, రుక్మిణి, సవితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆశా యూనియన్ గౌరవ అధ్యక్షులు నన్నే సాబ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



ఆలూర్‌లో నివాళి అర్పిస్తున్న వినయ్‌రెడ్డి, నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలను నిబద్ధతతో అమలు చేస్తూ ముందుకు తీసుకువెళ్ళాల్సిన అవసరం ఉందని ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డి అన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పెర్కిట్ : ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ద్యాగ ఉదయ్, పాలెపు రాజు, ఆకుల శీను, కలిగోట గంగాధర్, ఆకుల రాజు, సుంకరి రంగన్న, కలిగోట ప్రశాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..............

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, యువజన నాయకులు మీరశ్రావణ్, దత్తపురం శ్రీకాంత్ సుంకరి రవి, బీఆర్ఎస్ కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలుల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్ దేవిలావణ్య, అయ్యప్ప శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిబాగౌడ్, కాంగ్రెస్ నాయకులు మోత్కురి లింగాగౌడ్, కొంతం మురళీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల ఆధ్వర్యంలో...

సీపీఎం పార్టీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, డివిజన్ కమిటీ సభ్యులు భూమన్న, ఇతర నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాల లింగన్న, ఉపాధ్యక్షుడు సంజీవ్ థామస్ పాల్గొన్నారు.

బోధన్‌రూరల్ : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని బోధన్ తహసీల్దార్ విఠల్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బోధన్ పట్టణంలోని సాయి ఆదర్శ యువతి మండలి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. సాలూర మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకట నారాయణ, నాయకులు ఈశ్వర్, కారం స్వామి, సాయి ఆదర్శ యువతి మండలి అధ్యక్షురాలు పద్మసింగ్, సుజాత, రాజేందర్ సింగ్ పాల్గొన్నారు. పెంటాఖుర్దులో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గైని రాములు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏశాల గంగాధర్, జిల్లా నాయకులు మారుతి, భీంరావ్ పాల్గొన్నారు.

వేల్పూర్: మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు జి.ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి జంబవ చామార్, ఉపాధ్యక్షుడు శివకృష్ణ, సలహాదారుడు నారాయణ, బాల్‌రాజ్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : నాయకులు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు సాయిలు, గంగారాం, శ్రీను, లాలయ్య, రవి, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కులి సంతోష్, రవి, ప్రభాకర్, కిరణ్, ఇందిరా, సాయిబాబా గౌడ్, గంగాధర్ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయనకు ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మైలారం సుధాకర్, కేకే నరేందర్, సుభాష్ గౌడ్, లెక్చరర్ సాయన్న, మైలారం బాలు, అనీల్, బాలు, గంగాధర్, నర్సయ్య, సన్నీ, శ్రీనివాస్ పాల్గొన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజికవర్గ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి శుక్రవారం కమ్మర్‌పల్లిలో ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగ నివాళులర్పించారు.

డొంకేశ్వర్: అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ముప్కాల్: మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బాల్కొండ ఎస్సై నరేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. దళిత బలహీన బడుగు వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుపడిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో రాజేశ్వర్, సాయన్న, పెంటు గంగాధర్, శ్రీకాంత్‌యాదవ్, సంజీవ్ థామస్, రమేష్, నరేష్, కె.గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్ : మోర్తాడ్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల పెద్దమనుషులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతేగాక దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గురువయ్య, శ్రీధర్, నాగభూషణం, గంగాధర్, సంజీవ్, రాంచరణ్, దండు గంగాధర్, మల్లారి రాజారాం పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో శుక్రవారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్, మాజీసర్పంచ్ కాటపల్లి నర్సారెడ్డి, మాజీ వైస్ఎంపీపీ జితేందర్‌నాయక్, సుదీర్, మండల ప్రధానకార్యదర్శి వసంత్‌రావు, మైనారిటీ అధ్యక్షుడు అక్బర్ పాల్గొన్నారు.



బోధన్‌లో నివాళిఅర్పిస్తున్న నాయకులు

ఎమ్మెల్యేను కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

కోటగిరి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా షేక్‌చాంద్‌పాషా భారీ మెజార్టీతో గెలుపొందారు. శుక్రవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షేక్‌చాంద్‌పాషాను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు కృషిచేయాలని ఎమ్మెల్యే సూచించినట్లు షేక్ చాంద్‌పాషా తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హన్మంతు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన ఎంబీసీ నాయకులు

రెంజల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎంబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్ధరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత నివాసంలో కలిశారు. ఎంబీసీల సంక్షేమం కోసం కృషిచేసిన కవితకు ధన్యవాదాలు తెలిపారు. ఎంబీసీల సంక్షేమం కోసం కృషిచేసిన ఎమ్మెల్సీ కవిత సేవలు మరువలేనివని వారన్నారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో ఎంబీసీ నాయకులు అశోక్ రెడ్డి, ప్రవీణ్, లక్ష్మణ్, సతీష్, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవీపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన కరీంఖాన్‌కు శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఇటీవల అనారోగ్యానికి గురైన కరీంఖాన్‌కు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 24 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరైంది. చెక్కు మంజూరుకు కృషిచేసిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భగవాన్, నవీన్ రాజ్, సంజీవ రెడ్డి, గౌస్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

నవీపేట,డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధిలోని ఫకీరాబాద్‌లో శుక్రవారం రాత్రి సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జి సీపీ ఆదేశాల మేరకు నిజామాబాద్ కళాబృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్ మోసాల గురించి అప్రమత్తంగా ఉండాలని, యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, మూఢనమ్మకాలను నమ్మవద్దని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ యాదగిరి గౌడ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రాజేందర్, ఆసిఫ్, కళాబృందం సభ్యులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా సుమన్

డొంకేశ్వర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఆన్‌లైన్ ఓటింగ్ నిర్వహించగా యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా డంకేశ్వర్ మండలం నికాల్‌పూర్ గ్రామానికి చెందిన బానోత్ సుమన్ ఎన్నికయ్యారు. ఇటీవల విడుదల చేసిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో గెలుపొందిన బానోత్ సుమన్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఎన్నికల్లో సహకరించి బాధ్యతలు అప్పగించినందుకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

హామీలు నెరవేర్చకుండానే సంబరాలా : బీజేపీ

భీమ్‌గల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే ప్రజాపాలన పేరిట విజయోత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎల్‌జీ ఫంక్షన్‌హాల్‌లో మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ నిరసన కార్యక్రమానికి మల్లి కార్జున్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జీ మల్కన్నగారి మోహన్, పట్టణ, మండల అధ్యక్షులు నర్సయ్య, ములిగే మహపాల్, నాయకులు సంధ్యారాజ్, గంగాధర్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలుస్తుంది

● రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్‌హందాన్

భీమ్‌గల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ప్రజా రక్షణ పార్టీగా చరిత్రలో నిలుస్తుందని రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్‌హందాన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా రైతు, మహిళ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్‌హందాన్, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ సునీల్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చెప్పినట్టు నియోజకవర్గంలో గంజాయిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని, దేశంలోనే అదిపెద్ద రుణమాఫీ రైతు లకు ఏకకాలంలో రూ.2లక్షల లోపు మాఫీ చేశామని మిగిలినవి త్వరలోనే మాఫీ చేస్తామన్నారు. అనంతరం బడాభీమ్‌గల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండ ల, పట్టణ అధ్యక్షులు స్వామి, నర్సయ్య, నాయకులు కుంట రమేష్, కన్నె సురేందర్, గోపాల్‌నాయక్, నాగేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసు విధులను అడ్డుకున్న వ్యక్తికి మూడేళ్ల జైలు

బోధన్‌రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు ఇబ్బందులకు గురిచేసిన వ్యక్తికి బోధన్ కోర్టు న్యాయాధికారి అజయ్ దేవన్‌కుమార్ మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2023 సంవత్సరంలో హైటెక్ బార్ వద్ద మిర్చి బండి నిర్వాహకుడు రవీందర్‌ను రౌడీ షీటర్ అబ్దుల్ డబ్బుల గురించి వేధిస్తున్నాడని 100 డయల్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సంజీవ్, బాలాజీలు సంఘటన స్థలానికి వెళ్లి అబ్దుల్‌కు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అబ్దుల్ పోలీసులకు తీవ్ర పదజాలంతో తిట్టడంతో పాటు వారిపై చేయి చేసుకున్నాడన్నారు. బాలాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్‌హెచ్‌వో ప్రేమ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారన్నారు. ఎస్సై నరేష్ ఛార్జ్‌షీట్ దాఖలు చేశారని వివరించారు. శుక్రవారం ఈ కేసును అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ పల్నాటి సమ్మయ్య పోలీసుల తరపున సాక్ష్యులను విచారించారు. కేసులో వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి దేవన్ అజయ్ కుమార్ అబ్దుల్‌కు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.100 రూపాయల జరిమానా విధించారని వెల్లడించారు. జరిమానా చెల్లించని పక్షంలో నెల సాధారణ జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారన్నారు. కేసులో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకటనారాయణ ఉన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

భీమ్‌గల్‌రూరల్, డిసెంబరు6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముచ్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మేధన్స్ అశ్విని ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-17 సాఫ్ట్‌బాల్ పోటీలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ఫీజికల్ డైరెక్టర్ సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు, గ్రామ కమిటీ సభ్యులు విద్యార్థులను అభినందించారు.

ఓటు నమోదు చేసుకోవాలి

భీమ్‌గల్, డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్‌గా ఎన్రోల చేసుకోవాలని పట్టాభద్రుడు రాజారాం యాదవ్ కోరారు. భీమ్‌గల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. ప్రతీఒక్కరు ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధాన్ని వినియోగించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ పార్టీ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య, మున్సిపల్ కౌన్సిలర్ మూత లింబాద్రి, మున్సిపల్ కోఆప్షన్ పర్స నవీన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థుల ఎంపిక

జక్రాన్‌పల్లి, డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీలకు మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అండర్ -17 బాలురు, బాలికలు ఎంపికైనట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు గంగామోహన్ శుక్రవారం తెలిపారు. జగిత్యాల్ జిల్లాలో ఈనెల 7నుంచి 9వ తేదీలో జరిగే రాష్ట్ర సీనియర్ బెస్‌బాల్ పోటీల్లో విద్యార్థిని గడ్డం సంధ్య జిల్లా జట్టు నుంచి పాల్గొంటారని తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

కోటగిరి,డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని మంజీర నదిలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కొడిచర్ల గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ విషయమై పొతంగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణాల కోసం పొతంగల్ మంజీర నది నుండి ఇసుక రవాణాకు అనుమతి తీసుకుని కొడిచర్ల శివారులో ఇసుక తవ్వకాలు చేపడుతున్నారని వారు తెలిపారు. అనుమతులు ఒక చోటు తీసుకుని మరో చోట తవ్వకాలు జరగడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కొడిచర్ల మంజీర నదిలో పగలు, రాత్రి తేడా లేకుండా అనుమతుల పేరుతో కొంత, అక్రమాల పేరుతో మరికొంత ఇసుక తరలిపోతుందని వాపోయారు. ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయంతో పాటు పోలీస్ స్టేషన్‌లో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న రైతులు

బాల్కొండలో అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాలు సీజ్

ముప్కాల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రం నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న ఒక డంపర్, ట్రాక్టర్ పట్టుకొని సీజ్ చేసినట్టు ఎస్సై నరేష్ తెలిపారు. రాత్రి వేళల్లో అనుమతులు లేకుండా పక్క సమాచారం మేరకు వారిని పట్టుకున్నట్టు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా మొరాన్ని తరలిస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దొన్కల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మోర్తాడ్, డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): మండలంలోని దొన్కల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనిల్ మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా పాలాభిషేకం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్, మల్లికార్జున్, రాజ్‌కుమార్, ముత్యం, విజయ్, నవీన్, మహేందర్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

మోర్తాడ్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో పని చేస్తున్న పంచాయతీ వర్కర్స్‌లకు చెందిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని పంచాయతీ వర్కర్స్ ఆందోళన చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద పది గ్రామాలకు చెందిన వర్కర్‌లు, పారిశుధ్య కార్మికులు ఆందోళన చేశారు. మూడు నెలల వరకు వేతనాలు పెండింగ్‌లు ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యదర్శులను వేతనాల గురించి ప్రశ్నిస్తే చెక్కులు రాసి పంపామని మంజూరు కాలేదని అంటున్నారని కార్మికులు వాపోయారు. అనంతరం ఎంపీడీవో తిరుమలకు వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో 33రోజులు సమ్మె చేస్తే వేతనాలలో కోత విధించారని, అనంతరం అట్టి వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి చెల్లించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్తెక్క, కిషన్, దశరథ్, చిన్నక్క, నాగమణి, గజానంద్, ముత్తెక్క, తదితరులు పాల్గొన్నారు.

నేటి రాష్ట్రవ్యాప్త ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలి

కమ్మర్‌పల్లి, డిసెంబరు 6: (ఆంధ్రజ్యోతి) ఆటోలు, క్యాబ్ డ్రైవర్‌ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ పిలుపు మేరకు నేటి రాష్ట్రవ్యాప్తంగా ఆటోలు, క్యాబ్‌ల డ్రైవర్‌లు నిర్వహించ తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని హైదరాబాద్ లోని ఇందిరాపార్క్‌లో భారీ ర్యాలి బహింరంగ సభకు భారీగా తరళిరావాలని ఇందుకు అందరూ పూర్తి సహకారం అందివ్వాలని కోరుతూ గోడప్రతులను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) కమ్మర్‌పల్లి కార్యదర్శి బి అశోక్, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా



కమ్మర్‌పల్లిలో గోడప్రతులను ఆవిష్కరిస్తున్న టీయూసీఐ నాయకులు

● టీయూసీఐ ఆధ్వర్యంలో కమ్మర్‌పల్లిలో గోడప్రతుల ఆవిష్కరణ

(టీయూసీఐ) జిల్లా ఉపాధ్యక్షురాలు వి.సత్తెమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటోలు, టాక్సీలు క్యాబ్ డ్రైవర్‌ల సమస్యలు పరిష్కారిస్తామని ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు సమపస్యల పరిఎప్కారం కోరుతూ ఈ నెల 7 న ఒకరోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వమింపతలపెట్టిన అటెలు టాక్రీలు క్యాబ్‌ల బందును జయప్రదం చేయాలని ఇందుకు ప్రయానికులు సైతం తమ మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి మంజూనాథ అటె యూనియన్ అధ్యక్షుడు అనీల్‌కుమార్, డ్రైవర్‌లు రాజేందర్, రవి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ట్రెడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీ) జిల్లా నాయకులు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వాటికి సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్ జీవనం, జీవనోపాధి అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతీ ఆటోడ్రైవర్‌లకు రూ.15వేలు అందించాలని కోరుతూ ఈనెల 7న చేపట్టే బంద్‌లో ప్రతీ ఆటో కార్మికులు పాల్గొనాలని కోరారు.

వంట గదిని శుభ్రంగా ఉంచుకోవాలి

● రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోత్స్న



బస్వాపూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

భిక్కనూరు, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): పాఠశాలలో వంట గదిని శుభ్రంగా ఉంచుకోవాలని లేనియెడల తీవ్రంగా చర్యలు ఉంటాయని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోత్స్న అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, సిద్ధరామేశ్వరనగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జంగంపల్లి జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో వంటగదులను, పరిసరాలను పరిశీలించి మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉంది, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, తదితర విషయాలను ఆయా పాఠశాలల్లో విద్యార్థులను సభ్యురాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూ వంట గది ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడూ మండల, జిల్లా అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వంటగది శుభ్రంగా లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. కాగా సమగ్ర శిక్ష సిబ్బంది తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర విద్యా కమీషన్ సభ్యురాలికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు రాజ్ గంగారెడ్డి, ఎల్లయ్య, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలు సంఘ భవనాలను రూ.8 లక్షలు మంజూరు

ఏర్గట్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తడపాకల గ్రామంలోని పలు కుల సంఘ భవనాలకు ఎస్‌డీఎఫ్ నుంచి 8 లక్షలు మంజూరీ కాగా గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘంలో అదనపు గదుల నిర్మాణానికి 4లక్షలు, మజీదులో అధనపు గదుల నిర్మాణానికి 4 లక్షలు అడిగిన వెంటనే మంజూరీకి కృషి చేసి బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కు సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

కమ్మర్‌పల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): హరీష్‌రావు అరెస్టును నిరసిస్తు కేటీఆర్ పిలుపు మెరకు హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి వెల్లకుండా ఉండేందుకు కమ్మర్‌పల్లి మండలంలోని బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. అరెస్టులలో భాగంగా శుక్రవారం ఉదయం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రేగుంట దేవేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొంకంటి నరేందర్, గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం స్వామి, మాజీ ఎంపీటీసి మైలారం సుధాకర్ తదితర బిఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని సొంత పూచికత్తుపై విడిచిపెట్టినట్లు కమ్మర్‌పల్లి ఎస్సై అనీల్ రెడ్డి ఏఎస్సై నరేందర్ తెలిపారు.

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేం దర్, నాయకులు సుంకరి రవి, అగ్గు క్రాంతి, మీర శ్రావణ్, మహమ్మద్ సైఫ్, రాజు, చింటు, హరీష్, తదితరులు ఉన్నారు.

ఉత్తమ హోంగార్డుగా మాదరి స్వామి

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు మాదరి స్వామికి ఉత్తమ హోంగార్డుగా అదనపు సీపీ కోటేశ్వర్‌రావు ప్రశంసపత్రం అందజేశారు.



టీయూ పరిపాలన భవనం

నూతన రిజిస్ట్రార్ ఎవరో!?

● డిసెంబరు 16తో టీయూ రిజిస్ట్రార్ పదవీకాలం పూర్తి
● గత ఈసీ అనుమతి లేకుండానే కొనసాగుతున్న రిజిస్ట్రార్ యాదగిరి
● వర్సిటీ అధికార వర్గాల్లో ఉత్కంఠ

డిచ్‌పల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా ఎవరిని నియమిస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈనెల 16తో రిజిస్ట్రార్‌గా ప్రస్తుతం కొనసాగుతున్న ప్రొ.యాదగిరి పదవీకాలం పూర్తికానుందని తెలుస్తోంది. కాగా ఇప్పటివరకు కొనసాగుతున్న యాదగిరికి వర్సిటీ గత పాలక మండలి నుంచి ఆమోదం సైతం లేదని తెలిసింది. కాగా రాష్ట్ర ఉన్నత విద్యాశాఖలో ఓ ఉన్నతాధికారి కనుసన్నల్లో రిజిస్ట్రార్‌గా యాదగిరి కొనసాగినట్లు తెలుస్తోంది. కాగా ఇటీవలే వీసీగా బాధ్యతలు చేపట్టిన ప్రొ.యాదగిరి రావుకు ఈయనకు మధ్య పొసగడం లేదని తెలుస్తోంది. తానే మరో 6నెలల పాటు రిజిస్ట్రార్‌గా కొనసాగేందుకు ఉన్నత విద్యాశాఖ అధికారుల సహకారంతో యాదగిరి పావులు కదుపుతున్నట్లు సమాచారం. వర్సిటీలో వివాదాస్పదంగా ఉన్న 2014 బ్యాచ్ అధ్యాపకుల పదోన్నతుల అంశంపై యాదగిరి సానుకులంగా హామీ ఇచ్చారని తెలిసింది. బ్యాచ్ వారందరికీ పదోన్నతులు వచ్చేందుకు యాదగిరి ఉన్నతస్థాయిలో కార్యచరణ చేస్తున్నట్లు వర్సిటీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. తాను రిజిస్ట్రార్‌గా ఉన్న కాలంలోనే 2014 బ్యాచ్ అధ్యాపకుల ప్రమోషన్లపై మంచి నిర్ణయం ఉంటుందని, అందుకు తనకు సహకరించాలని యాదగిరి కోరినట్లు తెలిసింది. తన రిటైర్డ్‌మెంట్‌కు మరో 6నెలలు మాత్రమే ఉంటడంతో పూర్తిస్థాయిగా రిజిస్ట్రార్ పదవిలో కొనసాగేలా ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నరని సమాచారం. త్వరలో రిజిస్ట్రార్ పదవీకాలం ముగియనుండటంతో యాదగిరికి మరోసారి అవకాశం కల్పిస్తారో లేదా వీసీ నూతన రిజిస్ట్రార్‌ను నియామిస్తారో వేచి చూడాల్సిందే.

నాందేడ్ నుంచి శబరిమలైకు 22 ప్రత్యేక రైళ్లు

ఖిల్లా, డిసెంబరు6 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే శాఖ అయ్యప్ప భక్తుల సౌకర్యం కోసం డిసెంబరు నుంచి జనవరి వరకు నాందేడ్ నుంచి నిజామాబాద్, కరీంనగర్ మీదుగా అదనంగా ప్రత్యేక 22 రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే శాఖాధికారులు ప్రకటనలో తెలిపారు. ఇందులో పలు రైళ్ల హైదరాబాద్ నుంచి బయలుదేరుతాయని పేర్కొన్నారు. మరి కొన్ని రైళ్ల నాందేడ్ నుంచి కోల్లం వరకు వెళ్తాయని తెలిపారు. రైలు నెంబర్ 07159/07160 నాందేడ్ నుంచి కోల్లం వరకు నాలుగు రైళ్ల నడుస్తాయని పేర్కొన్నారు. ఈ రైళ్ల నాందేడ్ నుంచి ముద్ఖేడ్, బాసర, నిజామాబాద్, ఆర్మూర్, కోరట్ల, జగిత్యాల్, కరీంనగర్, పెద్దపల్లి, జమ్మికుంట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం,, విజయవాడ, తెనాలి, బాపట్ల, చిరాల, ఓంగోల్, నెల్లూర్, గూడుర్, రేణిగుంట,కట్పాడి, జోలార్‌పెట్టాయ్, సేలం, ఈరోడ్, తిరుపూర్, కోయంబత్తూర్, పలక్కాడ్, త్రిసూర్, అలువా, ఎర్నాకులం టౌన్, ఎత్తుమనూర్, కోట్టాయం,చెంగన్‌చేరి, తిరువల్ల, చెంగనూర్, కాయన్‌కులం స్టేషన్లద్వారా కోల్లం వరకు నడుస్తాయని పేర్కొన్నారు. అక్కడినుంచి వచ్చే రైళ్ల ఇదే స్టేషన్ల ద్వారా తిరిగి వస్తాయని తెలిపారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యేలు



ప్రదర్శనతో వస్తున్న విద్యార్థి



ప్రదర్శనలను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

అట్టహాసంగా జిల్లాస్థాయి ఇన్‌స్పైర్

● హాజరైన అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలు ● 126 ఎగ్జిబిట్ల ప్రదర్శన ● ఆలోచింపజేసేలా విద్యార్థుల ప్రదర్శనలు



ప్రదర్శనలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని ఎస్‌ఎఫ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఇన్‌స్పైర్, సైన్స్ ఎగ్జిబిషన్‌ను అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, భూపతిరెడ్డి ప్రారంభించారు. జిల్లాస్థాయి రాష్ట్రీయ బాలవైజ్ఞానిక ప్రదర్శనతోపాటు సైన్స్ ఎగ్జిబిషన్‌ను సంయుక్తంగా నిర్వహించారు. ఇన్‌స్పైర్‌లో 126 ఎగ్జిబిట్లను, రాష్ట్రీయ బాలవైజ్ఞానిక ప్రదర్శనలో 410 ఎగ్జిబిట్లను జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సస్టేనబుల్ ఫ్యూచర్ అనే ప్రధాన అంశంలో ఆరోగ్యం, ఆహారం, పరిశుభ్రత, న్యాచురల్ ఫామింగ్, ట్రాన్స్‌పోర్ట్ అండ్ కమ్యూనికేషన్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, రిసోర్స్‌మేనేజ్‌మెంట్, మ్యాథమెటికల్, మోడలింగ్ ఉపఅంశాలలో విద్యార్థులు వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని తద్వారా సామాజికంగా ఉన్న సమస్యలకు పరిష్కారాలు కనుగొనడానికి ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్‌లు ఉపయోగపడుతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందించాలన్నారు. సుస్థిర అభివృద్ధి కోసం మానవనరులను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా వాటిని సంరక్షించుకునేలా కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమానికి పరిశీలకుడిగా నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రతినిధులు పింటు హాజరై ప్రదర్శనలను పరిశీలించారు. న్యాయనిర్ణేతలు ప్రదర్శనలను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఈవో అశోక్, డీఐఈవో రవికుమార్, డైట్‌ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు



సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు



ప్రదర్శనలను తీసుకువస్తున్న విద్యార్థినులు



డబుల్ బీటీ రోడ్డుగా మారిన అక్లూర్ రోడ్డు

ఆ ఏడు గ్రామాల ప్రజలకు

అందని ఆర్టీసీ సేవలు

● రోడ్లు బాగుపడినా గ్రామాలకు బస్సులను నడపని అధికారులు ● విద్యార్థులకు తప్పని ఇబ్బందులు

వేల్పూర్, డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): అగంట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్టు రోడ్లన్నీ బాగున్నా బస్సు సౌకర్యానికి నోచుకొని ఏడు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలకు వచ్చిన ప్రతీ నాయకులు, అధికారులతో 'మా గ్రామానికి బస్సు నడపండి సారు' అంటూ గ్రామస్థులు వేడు కుంటున్నారు. వేల్పూర్ మండంలోని సాహెబ్‌పేట్, వాడి, కొత్తపల్లి(ఎన్), అక్లూర్, వెంకటాపూర్, కుకునూర్, కోమన్‌పల్లి గ్రామాలకు గతంలో బస్సుల రాకపోకలు సాగేవి. ఆయా గ్రామాల ప్రజలకు, విద్యార్థులకు పాఠశాల కళాశాలకు వెళ్లడానికి సౌకర్యంగా ఉండేది. సుమారు రెండేళ్ళ క్రితం రోడ్లు శిథిలావస్థకు చేరాయన్న సాకుతో బస్సులు బంద్‌చేశారు. దాదాపు రెండేళ్లపాటు విద్యార్థులు, ప్రజలు బస్సు సౌకర్యం లేక ఎన్నో ఇక్కట్లు ఎదుర్కొన్నారు. తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. ప్రైవేటు వాహనాలలో ప్రయాణం ప్రమాదమని తెలిసిన వెళ్లాల్సి వస్తోంది. కాగా ఇటీవలే డబుల్ బీటీరోడ్డు నిర్మాణం పూర్తయి రోడ్లు బాగుపడ్డాయి. అయినప్పటికీ ఇంత వరకు బస్సులు రావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లెపల్లెకు బస్సు సౌకర్యం అనే నినాదం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని, అధికారులు ఆచరణలో విఫలమయ్యారని, ఇందుకు తమ గ్రామాలే నిదర్శనమని ప్రజలు వాపోయారు. తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలను అందజేసినప్పటికీ తమ గ్రామాలకు బస్సు వచ్చిన దాఖలాలు లేవని, ఇందులో తాము 2 నుంచి 3 కిలోమీటర్ల దూరం వరకు కాలినకడన వెళ్లి ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని గతంలో మండల సర్వ సభ్య సమావేశాలలో పలుసార్లు కోరగా రోడ్లు బాగు చేస్తేనే బస్సును పంపిస్తామని సంబంధిత అధికారులు చెప్పారన్నారు. కాగా ప్రస్తుతం తమ గ్రామాలకు బీటీ డబుల్‌రోడ్ల నిర్మాణం జరిగినప్పటికీ ఇంతవరకు బస్సు సౌకర్యం కల్పించడంలేదని వాపోయారు. తాము ఇతర గ్రామాలకు వెళ్ళాలంటే ప్రైవేటు వాహనాలపై వెళ్ళాల్సి వస్తుందని ఆయా గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పటి మంత్రి సహకారంతో తమ గ్రామాలన్నీ బీటీతో డబుల్‌రోడ్లుగా రూపుదిద్దుకున్నాయన్నారు. బస్సు రావడానికి అన్నివిధాలుగా అనువుగా ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో తమకు బస్సు సౌకర్యం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



డబుల్ బీటీ రోడ్డుగా మారిన వెంకటాపూర్ రోడ్డు

బస్సులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

● రాజగంగారాం, అక్లూర్



తమ గ్రామానికి ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో గ్రామాల ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. దీంతో రెండు కిమీటర్ల దూరంలో ఉన్న మోతె గ్రామానికి వెళ్లి బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ తమ గ్రామాలకు బస్సులు రాకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల డబ్బులు కూడా ఖర్చవుతున్నాయి.

మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

● సుధాకర్‌గౌడ్, సాహెబ్‌పేట్



తమ గ్రామం నుంచి ఇతర వెళ్లేందుకు డబుల్ బీటీ రోడ్డు నిర్మాణం అయినా బస్సులు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు కొన్ని సమయాల్లో కాలినడకన ఇతర గ్రామాల పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. బస్సు సౌకర్యం తమ గ్రామానికి లేక పోవడంతో తమ ఊరికి ఇతర గ్రా మాల నుంచి పిల్లను ఇవ్వడానికి కూడా వెనుకాడిన సందర్భాలు ఉన్నాయి. అధికారులు మాస్పందించి ఇబ్బందులు తొలగించాలి.

పోలీసు శాఖలో
ఘనంగా హోంగార్డ్స్ 75 రైజింగ్ డే

ఖిల్లా, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): 75వ హోమ్‌గార్డ్సు రైజింగ్ డేను పోలీసు శాఖలో శుక్రవారం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు పోలీసు కమిషనర్ (అడ్మిన్) కోటేశ్వర్‌రావ్ ప్రతిభ కనబర్చిన హోంగార్డ్సులకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. ప్రశంసా పత్రాలు పొందిన వారిలో ఎం.స్వామి, పి.పోతన్న, బిజజీవన్‌సింగ్, ఎస్.రఘువీర్, షేక్ ఖాజాలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీసు కమీషనర్ (ఏఆర్)శంకర్‌నాయక్, ఆర్మ్డ్ రిజర్వు (అడ్మిన్)సతీష్, ఎంటివో. తిరుపతి, సీసీఆర్‌బీ సీఐ వీరయ్య, హోంగార్డ్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలను అందుకుంటున్న హోంగార్డులు

కోనోకార్పస్ వద్దు..
ఆక్సిజన్ మొక్కలే ముద్దు!

● ఆర్మూర్, పెర్కిట్ రహదారి గుండా కోనోకార్పస్ మొక్కలు ● ఆ మొక్కలతో నష్టాలే తప్ప లాభాలు లేవంటున్న శాస్త్రవేత్తలు
● తొలగించి ఆక్సిజన్ మొక్కలు నాటాలంటున్న స్థానిక ప్రజలు

జర దేఖో!!



ఆర్మూర్‌లో రోడ్డు డివైడర్ మధ్యలో నాటిన కోనోకార్పస్ మొక్కలు



పెర్కిట్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కోనోకార్పస్ మొక్కలతో మానవళికి ఏ విధమైన ఉపయోగమూ లేకపోగా వీటితో వీటితో నష్టాలే తప్ప లాభాలు లేవని భూగర్భజల శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా వీటి పెంపకాన్ని ఆపేయాలని తెలిపింది. ఈ మొక్కలు, వాటి కాయాలు, వాటి పనులతో మనుషులకే కాదు జంతువులకు కూడా ఏ విధమైన ఉపయోగంలేదని, పైగా వీటివల్ల వాతావరణంలో ఆక్సిజన్ శాతం తగ్గి శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఈ మొక్కలు ఆర్మూర్ పట్టణంలోని ప్రధాన రహదారి గుండా రోడ్డుకు మధ్యలో డివైడర్‌పై నిజామాబాద్ వెళ్లే రహదారి గుండా, అదేవిధంగా పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీ రోడ్డు గుండా, పెర్కిట్ వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా కోనోకార్పస్ మొక్కలు నిండిపోయాయి. ఈ మొక్కలు నార్త్ అమెరికా సముద్రతీరం ఎంబడి పెరుగుతాయి. సముద్రతీరం ప్రాంతంలో నీటి ప్రవాహం అదుపుచేయడానికి ఆ మొక్కలను నాటారు. కానీ వీటివల్ల భూగర్భజలాలు తగ్గిపోతున్నాయని గమనించి నార్త్ అమెరికాలోనే కాకుండా సౌత్ ఆఫ్రికా వంటి దేశాల్లో కూడా వీటిని నాటడం రద్దుచేశారు. ఈ మొక్కలతో భూగర్భజలాలు హరించివేయడమే కాకుండా భూమి లోపలికి వాటి వేర్లు చొచ్చుకొని పోయి కట్టడాలను, డ్రైనేజీ పైపులను ధ్వంసం చేసే అవకాశం ఉందని ఇటీవలే పలు అధ్యాయనాలు తెలిపాయి. ఈ మొక్కలతో అలర్జీలు వచ్చే ప్రమాదం ఉందని పలు సామాజిక మా ధ్యమాలలో ప్రచారం సాగింది. ఇదివరకే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రాష్ట్రంలోని మొక్కలన్నింటినీ తొలగించి వాటి స్థానంలో ఆక్సిజన్ వెదజల్లే మొక్కలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే మన ప్రాంతంలో కూడా కోనోకార్పస్ మొక్కల స్థానంలో ఆక్సిజన్‌ను అందించి ప్రజల ఆరోగ్యం కాపాడే మొక్కలు నాటితే సౌకర్యంగా ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలి

● గోవర్ధన్, స్థానికుడు



కోనోకార్పస్ మొక్కలతో భూగర్భజలాలు హరించకపోవడమే కాకుండా వాతావరణంలో ఆక్సిజన్ శాతాన్ని తగ్గిస్తాయని పలు అధ్యాయనాలు తెలిపాయి. రోజూ ఉదయం వాకింగ్‌చేసే వారికి ఈమొక్కలతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అందువల్ల హౌజింగ్‌బోర్డులోని పార్కులో మొక్కలను మున్సిపల్ అధికారుల చొరవతో తొలగింపజేశాము. పట్టణంలో ఉన్న మొక్కలు అన్నింటినీ తొలగించాలి.

కోనోకార్పస్ మొక్కలు చిన్నగా కత్తిరించాం..

● రాజు, మున్సిపల్ కమిషనర్

పట్టణంలో కొన్నిచోట్ల ఉన్న కోనోకార్పస్ మొక్కలను చిన్నగా కట్ చేశాం. మొత్తం మొక్కలను పూర్తిగా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. చర్యలు చేపడతాం.

జడ్పీ మాజీ చైర్మన్ హౌజ్ అరెస్టు


జడ్పీమాజీచైర్మన్‌ను హౌజ్‌అరెస్టు చేసిన పోలీసులు

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మాజీ జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావును పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు. శుక్రవారం ఉదయం ఆయన నివాసంలో బయటకు వెళ్లకుండా పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టులకు నిరసనగా ట్యాంక్ బండ్‌పై నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళ్తుండగా ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. అక్ర మ అరెస్టులతో నిరసనను ఆపలేరన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా పాత కలెక్టరేట్ వద్ద శుక్రవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రెగ్యులర్ ఉద్యోగులకు ఇస్తున్న అన్ని ప్రయోజనాలను తమకు వర్తింపజేయాలని కోరారు. కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని కోరారు. దీక్షకు టీపీటీఎఫ్, స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు.

విద్య, వైద్యం, ఉపాధి కల్పన కోసం రిలే నిరాహార దీక్షలు


ధర్నాచౌక్ వద్ద నినాదాలు చేస్తున్న డీఎస్పీ నాయకులు

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పేద మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద శుక్రవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించా లన్నారు. ఉపాధి లేక ప్రజలు రోడ్డున పడుతున్నారని, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలన్నారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వ్యవసాయ భూమిని ఇవ్వాలన్నారు. నెలరోజుల నుంచి ఈ సమస్యలపై ఆందోళన చేస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదన్నారు. ఈనెల 16న ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుమన్, ప్రేమ్, జిల్లా నాయకులు ప్రశాంత్, రమేష్, కైలాష్ పాల్గొన్నారు.

మీటర్ టెస్టింగ్ యంత్రాన్ని ప్రారంభించిన సీఈ


మీటర్ చెక్‌చేసే యంత్రాన్ని ప్రారంభిస్తున్న సీఈ అశోక్

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మీటర్‌లో సమస్యలను గుర్తించే యంత్రాన్ని చీఫ్ ఇంజనీర్ అశోక్ ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని ఎంఆర్‌టీ కార్యాలయంలో సుమారు రూ.37 లక్షలతో నిర్మించిన మీట ర్ టెస్టింగ్ యంత్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మీటర్ల సమస్యలను గుర్తించేందుకు రకరకాల పరికరాలను వాడేవారిమన్నారు. ప్రస్తుతం ఈ మీటర్ టెస్టింగ్ యంత్రంతో ఖచ్చితంగా సమస్యలను గుర్తించడం జరుగుతుందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలను అందించేందుకు ఈ పరికరం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ రవీందర్, డీఈలు రమేష్, వెంకటరమణ, ఉత్తమ్, ముక్తార్, ఏడీఈలు నీలిమా, వరప్రసాద్, నటరాజ్, తోటరాజశేఖర్, ఏఈలు మౌనిక రెడ్డి పాల్గొన్నారు. టీజీఎన్‌పీడీసీఎల్ జిల్లా అధికారులతో సీఈ అశోక్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పవర్‌హౌజ్ కంపౌండ్ కార్యాలయం ఆవరణలోని గోల్డెన్ జూబ్లీహాల్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈ అశోక్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. వచ్చేది వేసవికాలం కావడంతో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు వివరించారు. ఓవర్‌లోడ్ సమస్యను అధిగమించాలన్నారు. గ్రామాల నుంచి మొదలుకొని పట్టణాల వరకు పోల్స్ నెంబర్‌లను పూర్తి చేయాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈనెల 9,10 తేదీల్లో తనిఖీలు చేసి అన్ని రిపోర్టులను సబ్‌మిట్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈలు రమేష్, శ్రీనివాస్‌రావు, పీపీ రాజేశ్వర్‌రావు, ముక్తార్, వెంకటరమణ, ఏడీలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు

ఇందల్వాయి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2024 క్రీడా పోటీలను ఈనెల 10, 11, 12 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ క్రీడాపోటీలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి ప్రధాన క్రీడలు నిర్వహిస్తామన్నారు. మండలస్థాయి యువతీ యువకులు ఈ పోటీలో పాల్గొనవల్సిన క్రీడాకారులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ వివరాలను మండల కమిటీతో లేదా సంబంధిత అధికారులతో సంప్రదించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రోత్సాహంతో జరుగుతున్న ఈ క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు నగరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని డీ-1 సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని నగర టౌన్-1 ఏడీఈ ఆర్.చంద్రశేఖర్ తెలిపారు. పవర్‌హౌజ్ కంపౌండ్ సబ్‌స్టేషన్ పరిధిలోని గాజుల్‌పేట్, బురుడుగల్లి, లైన్‌గల్లి, బడాబజార్, గురుద్వార్, బాబాసాహెబ్‌పహాడ్, మాలపల్లి, హష్మీ కాలనీ, శివాజీచౌక్, ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడు తుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అదనపు డీసీపీ(అడ్మిన్)గా బస్వారెడ్డి


అదనపు డీసీపీగా బాధ్యతలు చేపడుతున్న బస్వారెడ్డి

ఖిల్లా, డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): అదనపు డీసీపీ(అడ్మిన్)గా జి.బస్వారెడ్డి శుక్రవారం సాయంత్రం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు డీసీపీగా పనిచేసిన కోటేశ్వర్‌రావ్ బదిలీ కావడంతో ఆ స్థానంలో బస్వారెడ్డిని బదిలీ చేశారు. ఈ మేరకు కోటేశ్వర్ రావ్ నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి


టీఎన్జీవోస్ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు


నివాళులు అర్పిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటాకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ మాట్లాడుతూ అందరికి సమాన హక్కులు కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో సహ అధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు గైని గంగారాం, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, కేంద్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ....

జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ దండునీతు కిరణ్, జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిర్పరాజు, నీలగిరి రాజు, మీసాల శంకర్, తెలంగాణ శంకర్, రాజు, చింతకాయల రాజు, అర్జున్ రాథోడ్, విజయ్, అనిల్, కాశిచరణ్, సాదిక్ పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీమోర్చా ఆధ్వర్యంలో....

జ్ఞానానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తి అంబేద్కర్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. భారతీయ జనతపార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పులాంగ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ జిల్లా కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, సాయి, బట్టు రాఘవేందర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయు ఆధ్వర్యంలో ..

అంబేద్కర్ వర్ధంతి వేడుక లను నిర్వహించారు. జిల్లా కేంద్రం లోని పులాంగ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లా డుతూ అంటరానితనం, కుల నిర్మూలన కోసం అంబేద్కర్ ఎంతో కృషిచేశారన్నారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా బీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో నగరంలోని 43వ డివిజన్ పాములబస్తీలో వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు.

మోపాల్: బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని మోపాల్, నిజామాబాద్ రూరల్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ఘనంగా జరుపుకు న్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

సిరికొండ : మండలంలో యువజన సంఘాలు, మాల మహానాడు సంఘాలు ఘనంగా నివాళులు అర్పించారు. సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో నవయువ యూత్ ఆధ్వర్యంలో సంద్ర శంకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గడ్కోల్, సిరికొండ గ్రామాల్లో మాల మహానాడు సంఘ సభ్యులు రాజేశ్వర్, హేమంత్,రాకేష్,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను, దళిత,బహుజనులకు చేసిన సేవలను వివరించారు. సిరికొండలో దళిత యువజన సంఘాలు నాయకులు సాయిచరన్ సంజీవ్ తదితరులు అంబేద్కర్‌కు నివాలులు అర్పించిన వారిలో ఉన్నారు.

నిజామాబాద్ లీగల్ :బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతి వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో వసంతరావు, పిల్లిశ్రీకాంత్, పులి జైపాల్, బిట్లరవి, తుకారాం, గంగారాం, గంగప్రసాద్, చుక్క బొట్ల రాజు, నారాయణ, చిన్ననాయక్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.




మంచిప్పలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహిస్తున నాయకులు, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు, దళిత ఉద్యోగుల ఆధ్వర్యంలో..

చేరికలపై అధికార పార్టీ నేతల దృష్టి

(ఐదో పేజీ తరువాయి)

సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా చూస్తున్నారు. సంవత్సరం కాలంలోనే కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని ప్రస్తుతం ఉన్న పార్టీలో ఉంటేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే అవకాశం ఉంటుందని వారికి వివరిస్తున్నారు. వలసల ద్వారా అధికార పార్టీకి వెళ్లకుండా ప్రయత్నాలను చేస్తున్నారు. అందరూ కాంగ్రెస్‌లో చేరిన పోటీకి అవకాశం రాదని బీఆర్ఎస్, బీజేపీలో ఉంటేనే రిజర్వేషన్లకు అనుగు ణంగా పోటీ చేసే అవకాశం ఉంటుందని వారికి వివరిస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు క్యాడర్ వెళ్లకుండా ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపట్టాలి

(ఐదో పేజీ తరువాయి)

మండలాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపీడీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తు దారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ వాస్తవ పరిస్థితులకు అను గుణంగా యాప్‌లో వివరాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరపాలన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కలెక్టర్ హెచ్చరించారు. ఇదివరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలో చోటు చేసుకున్న పరిణామాలను వివరించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలన్నారు. అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఆర్‌డీవో సాయాగౌడ్ పాల్గొన్నారు.

విజయోత్సవాలతో ప్రజాధనం వృథా

(ఐదో పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌ను హస్తం పార్టీని బొందపెట్టడం ఖాయమన్నారు. రైతుభరోసా, కౌలు రైతులకు 15వేలు, 2లక్షల రుణమాఫీ కాలేదని రైతులు ఉత్సవాలు చేయాలా అని ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ మోసాలకు నిరసనగా 28 రోజుల విజయోత్సవాలకు 28 ప్రశ్నలతో బహిరంగ లేఖను రాస్తే ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తారో ఇన్‌చార్జి మంత్రి జూపల్లి వస్తారో చర్చకు రమ్మని సవాల్ విసిరారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని కేంద్ర సహాయ సహకారంతో ఇందూరును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. కాంగ్రెస్ అంటే ఆపన్న హస్తం కాదని భస్మాసుర హస్తం అని ప్రజలు తెలుసుకుంటున్నారని అన్నారు. రానున్న స్థానిక, కార్పొరేషన్ ఎన్నికల్లో బొందపెట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పోస్టు నియామక ఉత్తర్వుల అందజేత

నిజామాబాద్ లీగల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి):జిల్లాలో ఖాళీగా ఉన్న సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పోస్టులను భర్తీ చేస్తూ హైకోర్టు రిజిస్టర్ జనరల్ నుంచి శుక్రవారం వెలువడినవి. ఇందులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా నూర్జహాన్ బేగం, రైల్వే సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా ఏ.బాల్‌రాజ్, ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా గంగాదర్‌లను నియమిస్తూ ఉత్తర్వులు వచ్చాయని తెలుపుతూ ఉత్తర్వులను జిల్లా ప్రధాన న్యాయాధికారిని సునీత కుంచాల శుక్రవారం తన చాంబర్‌లో వారికి అందజేశారు.


ఉత్తర్వులు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారిని

తప్పిపోయిన పిల్లలు.. సీసీ ఫుటేజీతో పట్టివేత

ఖిల్లా, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఐదోటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో ముగ్గురుపిల్లలు తప్పిపోయినట్లు ఫిర్యాదు అందిన కొద్ది సేపటికే దొరికినట్లు ఎస్ఐ గంగాదర్ తెలిపారు. హష్మీకాలనీకి చెందిన ఏడుసంవత్సరాల వయసు గల మహ్మద్‌బిలాల్, ఆయేషాఫాతిమా, మహ్మద్ అలీలు అనే ముగ్గురు పిల్లలు కిరాణషాపునకు వెళ్లి వస్తామని చెప్పి గంటలయిన రాకపోవడంతో పిల్లల కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన ఐదవ టౌన్ పోలీసులు హష్మీకాలనీలలో గల సీసీఫుటేజీలను పరిశీలిస్తూ మాలపల్లి వరకు వెళ్లగా మాలపల్లి మసీదు వద్ద ముగ్గురు పిల్లలు ఆడుకుంటున్నట్లుగా గుర్తించిన పోలీసులు వారిని వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. వెంటనే పోలీసులు స్పందించడం వల్ల తమ పిల్లలు దొరికారని కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆడపడుచులకు అండగా కాం గ్రెస్ ప్రభుత్వం ఉందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మోపాల్, నిజా మాబాద్ రూరల్, ధర్పల్లి మండలా లకు సంబందించిన కల్యాణలక్ష్మి, షాదీము బారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంక్షేమ అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తు న్నారని అన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాల పంపిణీతో పాటు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం జరుగుతుందని తెలి పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరు గుతుందని తెలిపారు. రైతు రుణమాఫీతో పాటు 500 బోనస్‌ను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయరెడ్డి, ఎల్లయ్య, నాయకులు భోజన్న, గోర్కంటి లింగన్న, మోహన్, జనార్ధన్, ప్రసాద్, సందీప్, నగేష్, సొసైటీ చైర్మన్లు శ్రీధర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


ప్రవీన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

సిరికొండ : మండలంలో యువజన కాంగ్రెస్ పార్టీతో పాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన ప్రవీన్‌కు ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి సూచించారు. నూతనంగా సిరికొండ మండల యువజన కాంగ్రెస్ అధ్య క్షులుగా ఎన్నికైన ప్రవీన్ శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతానని ఆయన చెప్పారు.

ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవాలు

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): భక్తుల సుబ్రహ్మణ్య స్వామి స్మరణలు వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలతో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని బోర్గాం(పి)లో కొలువుదీరిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో శుక్రవారం వార్షిక ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా వేదపండితులు వేదమంత్రోచ్ఛరణలు పఠించగా అర్చకులు గణపతి, గౌరీ, పున్యహవచన పూజలు నిర్వహించి అఖండ దీపారాధనతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన విపుల్‌గౌడ్


పుష్పగుచ్ఛం అందజేస్తున్న విపుల్‌గౌడ్

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జిల్లా యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా గెలుపొందిన విపుల్‌గౌడ్ శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహే ష్‌కుమార్ గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విపుల్‌గౌడ్‌ను ఆయన అభినం దిం చారు. రాబోయే రోజుల్లో మరింత కష్టపడి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేలా పనిచేయాలని ఆయన సూచించారు.

బాధితులకు సెల్‌ఫోన్లు అప్పగింత


బాధితులకు సెల్‌ఫోన్లు అప్పగిస్తున్న ఒకటోటౌన్ పోలీసులు

ఖిల్లా, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : వివిధ కారణాలతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను ఒకటోటౌన్ ఎస్ఐ శుక్రవారం 14 మంది బాధితులకు అప్పగించారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్లపై ఫిర్యాదులను నమోదు చేసుకున్న పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌హెచ్‌వో రఘుపతి ఈ సందర్భంగా తెలిపారు.